బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాజ్యాంగంలో పొందు పర్చిన బాలల సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముమ్మిడివరం తహశీల్దార్ తాడి సుభాష్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం ఐసిడిఎస్, సిడిపిఒ ఎం.నిహారిక అధ్యక్షతన మండల స్థాయి చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి సిఐ ఎం.మోహన్‌కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టాలను వివరిం చారు. అనంతరం నిహారిక మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చైల్డ్‌వెల్ఫేర్ కమిటీలో ఎవరిని సభ్యులుగా నియమిస్తారో వివరించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ లక్ష్మీ కల్యాణి, ఎస్ఐ డి. జ్వాలా సాగర్, వెలుగు ఎపిఎం పివివి.రమణ, డిసిపిఒ ఉమాలక్ష్మీలతో పాటు విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు, విఒలు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వశిష్ఠ వారధి కోసం ఎదురుచూపు

- సాకారం కోసం సుప్రీం కోర్టుని ఆశ్రయించిన ప్రజలు
- ఒక్కరైతు వల్ల ఆగిన వశిష్ఠ వారధి నిర్మాణం
- ఎంఎల్ఎ చొరవతో నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రాజోలు

వారధి సాధ్యమైతే... కోనసీమ వాసులకు కూత వేటు దూరంలో.. నర్సాపూర్ నుంచి రైలు ప్రయాణం! సునాయాసంగా తక్కువ భారంతో బాహ్య జిల్లాలకు వెళ్లొచ్చు. కొబ్బరి, ఆక్వా ఉత్పత్తులను అలవోకగా రైలు మార్గం ద్వారా దేశం ఏ మూలకైనా ఎగుమతి చేసుకోవచ్చు. అంతర్వేది పుణ్య క్షేత్రం ఇంకా అభివృద్ధి చెందుతుంది. విద్య, వైద్య సౌకర్యాలు మెరుగు పడతాయి. ప్రజా, సరుకు రవాణా బాగా వృద్ధి చెందే అవకాశం మెండుగా ఉంటుంది. సఖినేటిపల్లి, నర్సాపురం మధ్యలో వశిష్ఠ గోదావరి పై వారధి నిర్మాణం జరిగితే ఇవన్నీ సాధ్యమే. ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఎందరు కృషి చేసినా ఈ వారధి నిర్మాణం కలగానే మిగిలిపోయింది. ఒక్క రైతు అభ్యంతరం కారణంగా దశాబ్దాల కాలంగా కలగా ఉండిపోయిన విషయాన్ని గుర్తించిన రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ చొరవ చూపారు. అలాగే ప్రజల సాయంతో ఈ విషయాన్ని సుప్రీం కోర్టు వరకు తీసుకుని వెళ్లారు. ఆ రైతు కోర్టు కి వెళ్లడంతో వారధి పై ఉపయోగాలు వివరిస్తూ ప్రజలు మళ్లీ కోర్టుని ఆశ్రయించారు. ఒడ్డుకు చేరుకుంది. ఆ కల సాకారం కాబోతుండటం పూర్వపు ఉభయ గోదావరి జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నాటి నుంచి నేటి వరకు..!

ఎన్నో ఏళ్ల నుంచి వశిష్ఠ గోదావరిపై సఖినేటిపల్లి- నరసాపురం వారధి నిర్మాణం చిరకాల స్వప్నంగా మారింది. ఏళ్లు గడిచిపోయినా ఇక్కడ సరైన రవాణా సౌకర్యం మాత్రం అందుబాటులో లేదు. లంక గ్రామాల ప్రజలు అవసరాల విద్య, వైద్యం అవసరం ఏదైనా.. గోదావరి దాటాక తప్పదు. ఇవతలి ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు చేరాలంటే పడవలోప్రయాణించాలి. లేదంటే చుట్టూ తిరిగి దాదాపు 30 కిలోమీటర్లు ప్రయాణిస్తే గానీ, నరసాపురం చేరే అవకాశం ఉండదు. దీంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థులు, కార్లు, బైకులు, ఆటోలతో సహ పంటు లేదా పడవలో ప్రయాణం చేసి అవతల ఒడ్డుకు చేరుకుంటారు. దీనిని దష్టిలో ఉంచుకుని 'వశిష్ఠ వారధి' ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ గోదావరి నదిపై నిర్మించాలని తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు మొదలై ఇప్పటికి 64 ఏళ్లు గడిచాయి.

సఖినేటిపల్లి, నరసాపురం మధ్య వశిష్ఠ గోదావరిలో పంటుపై ప్రయాణం(ఫైల్)

అడ్డంకులు వీడనున్నాయి

ఉభయ గోదావరి ప్రజల చిరకాల వాంఛ అయిన వశిష్ఠ వంతెన నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగనున్నాయి. ఈ మేరకు జాతీయ రహదారులు, రవాణా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేశారు. కొత్త డిజైన్ ప్రకారం అంబేద్కర్ ర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం రాజుల్లంక మధ్య వశిష్ఠ గోదావరిపై వారధి నిర్మించనున్నారు. కోనసీమ జిల్లా చించినాడ వంతెన నుంచి 216 జాతీయ రహదారిని మూడు తూములు, టేకిశెట్టిపాలెం, సఖినేటిపల్లి మీదుగా మళ్లించి గోదావరిపై నరసాపురం మండలం రాజుల్లంకను కలుపుతూ వారధి నిర్మించనున్నారు. అక్కడి నుంచి లక్ష్మణేశ్వరం, యర్రంశెట్టి వారి పాలెం మీదుగా బైపాస్ రోడ్డును అభివద్ధి చేసి సీతారాంపురం వద్ద 216 జాతీయ రహదారికి కలపనున్నారు. వంతెనతో కలిపి చించినాడ నుంచి నరసాపురం మండలం సీతారాంపురం వరకు 23 కిలోమీటర్ల మేర 216 రహదారికి కొత్త బైపాస్ రోడ్డు అభివృద్ధి చేసే విధంగా డిజైన్ చేశారు. ఏళ్ల తరబడి నరసాపురం - సఖినేటిపల్లి వంతెన నిర్మాణం కల సాకారం అవుతుందని ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు ఆకాంక్షించారు. కాని ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో సఖినేటిపల్లి రేవు వద్ద వారధి నిర్మాణం కలగానే మిగిలింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణానికి రూ.580 కోట్లు మంజూరు చేసింది. గుడిమెళ్లంకకు చెందిన రుద్రరాజు విశ్వనాధరాజు అనే రైతు నిరాకరణతో మాత్రం భూమి ఇవ్వడానికి నిరాకరిస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లారు. దీంతో అడుగులు ముందుకు పడలేదు. దీంతో ప్రజలు ఎంఎల్ఎకి విన్నవించడంతో ఈ సమస్యకి పరిష్కార మార్గాలు ముందుకు వచ్చాయి. ప్రజలు కూడా వారధి నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు జరిగే మేలు, ఆదాయ వనరులు, వ్యాపారాలు, విద్యా, వైద్య, ఉద్యోగ సదుపాయాలు ఎలా మెరుగుపడతాయో వివరిస్తూ సుప్రీం కోర్టుకు విన్నవించారు. త్వరలోనే మంచి ఫలితం వస్తుందని అందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆ రైతు సమస్యను కూడా త్వరలో చేధించి నిర్మాణం వైపు అగుగులు పడనున్నాయి.. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మరలా వారధి పై ఆశలు చిగురించాయి.

వంతెన నిర్మాణంతో అభివృద్ధి

సఖినేటిపల్లి (రామేశ్వరం) వద్ద వశిష్ఠనదిపై వంతెన నిర్మాణంతో కోనసీమ, అటు నర్సాపురం అభివృద్ధి ముడిపడి ఉంది. 216 జాతీయ రహదారి మహర్దశ ఆధారపడి ఉంది.ఈ వంతెన పూర్తయితే జిల్లా నుంచి రాజోలు, మల్కిపురం, సఖినేటిపల్లి, నరసాపురం, పెనుమద్ర మీదుగా మచిలీపట్నం అక్కడి నుంచి నేరుగా ఒంగోలు చేరవచ్చు. అమలాపురం నుంచి సఖినేటిపల్లి వరకు కోనసీమ ప్రాంతం నుంచి నర్సాపురం మీదుగా తక్కువ దూరంలో మచిలీపట్నం చేరుకోవచ్చు. దీని వల్ల రవాణా వ్యవస్థ మరింత అభివద్ధి చెందనుంది. కేజీ బేసిన్లో ఉత్పత్తి అవుతున్న చమురు సహజవాయువులు తరలింపు, ఇతర కార్యక్రమాలకు ఈ వంతెన ఉపయోగపడుతుంది.అంతర్వేది, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్లకు చక్కటి రవాణా మార్గానికి దోహదపడుతుంది.

అడ్డంకులను అధిగమించి

ఉభయ గోదావరి జిల్లావాసుల చిరకాల స్వప్నం నెరవేరకుండా కొన్ని అడ్డంకులు ఉన్నాయి. వాటికి అధిగమించి సఖినేటిపల్లి(రామేశ్వరం)- నరసా పురం(రాజులంక) వశిష్ట వారిధి వంతెన నిర్మాణం చేపడతాం.ఉభయ గోదావరి ప్రజల చిరకాల వాంఛ అయిన వశిష్ట వంతెన ఇరు జిల్లాలను కలుపుతూ వశిష్ట గోదావరిపై సఖినేటిపల్లి(రామేశ్వరం) వద్ద వారధి నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుంది.అన్ని అడ్డంకులను దాటి నిర్మాణ పనులు శరవేగంగా జరగనున్నాయి. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

- దేవ వరప్రసాద్ , ఎంఎల్ఎ, రాజోలు

పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడిపశువుల సంతతి మెరుగుదలకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడిం చారు. మంగళవారం స్థాని కలెక్టరేట్ నందు జిల్లా పశుసంవర్ధక శాఖ, పశు వైద్యాధికారులతో సమా వేశం నిర్వహించి జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి పశువుల సంఖ్యను పెంచడానికి గల సాధ్య సాధ్యాలపై పశువై ద్యాధికారులతో అనుభవ పూర్వకమైన సూచనలను కోరుతూ ఆచరణ గల అవకాశాలపై సంప్రదింపులు జరిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ పశువుల పెంపకంపై ముందుగా దృష్టి సారిస్తూ స్థానికంగా ఉన్న పశువుల పోషకాహార స్థితులను మెరుగుపరుస్తూ పాల దిగుబడిని పెంచాలని సూచించారు. అందుకు అవసరమైన పశు దాన పైలట్ ప్రాజెక్టు లను రావులపాలెం, రామ చంద్రపురంలో ఏర్పాటుకు డ్వాక్రా సంఘాల సమన్వ యంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పశువుల దానా యూనిట్ ప్రస్తుతం నడుస్తున్న కృష్ణాజిల్లా వీర వల్లి గ్రామానికి పశు వైద్యా ధికారుల బందం వెళ్లి సందర్శించి యూనిట్ స్థాపనకై డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని ఆదేశించారు. బేసిక్ మిషనరీ ముడి సరుకు లభ్యత, ముడిసరుకు రవాణా రైతులకు తక్కువ ధరకే అందుబాటు, జిల్లాలో ఉన్న పశువుల సంఖ్య, విక్రయా లు డిమాండ్ సప్లై లపై అధ్యయనం చేస్తూ యూని ట్ నెలకొల్పడానికి ముడి సరుకు జొన్నలు వేరు శనగ నువ్వుల కేకులు సప్ల మెంట్స్ వరి ఉత్పత్తులు వంటి అంశాలతో కూడిన నివేదికను కూడా రూపొం దించాలన్నారు. పాడి రైతులతో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించి పశుదాన ఉత్పత్తుల తయారీ ధరలు సరఫరా వంటి అంశాలను వివరించాలన్నారు. పశు వైద్యాధికారులు సలహాలు ఇస్తూ పుట్టిన లేగ దూడ వయస్సు 18 నెలలు వచ్చిన సందర్భంలోనే ఎదకు వచ్చి పాడి పరిశ్రమకు ఎంతో ఉపయుక్తంగా ఉండే సునందిని కార్యక్రమం విధానాన్ని మరల పునరుద్ధ రిస్తే బాగుంటుందని, పశువుల దాన, మల్టీ విటమిన్, అజోలా గడ్డి, కాల్షియం, మినరల్స్, తదితర పశువుల పోషక వస్తువులను రేషన్ షాపులు మాదిరిగా రాయితీపై రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తే పాడి పరిశ్రమ అభివద్ధికి అవకాశాలు ఉంటాయని, మేలు జాతి పాడి పశువులు కొనుగో లుకు రాయితీలతో బ్యాంకు రుణాలను అందిస్తే పరిశ్రమ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని వారు తెలిపా రు. నూతనంగా ప్రతిపా దించిన దాన యూనిట్ మూలంగా కూడా పాల దిగుబడిని పెంచేందుకు అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, సహాయ సంచాలకులు ఉమా మహేశ్వర్‌రెడ్డి పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

మహేష్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - అమలాపురం

అయినవిల్లి మండలం వెలవలపల్లి గ్రామానికి చెందిన దోనిపాటి మహేష్‌పై యల్లమెల్లి విజయ్, అతని అనుచరులు రాయల్ కాలేజి యాజమాన్యం కిడ్నాప్ చేసి దాడి చేశారని, వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేసి శిక్షించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుడు మహేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని వెంకటేశ్వరరావు ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో జిల్లాలో దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. రాజకీయ నాయకుల అనుచరులు అంటూ వారి అండదండలతో ఈ రకంగా దాడులకు తెగబడడం తగదన్నారు. ఇటువంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోనిపాటి మహేష్, వారికుటుంబాన్ని ప్రభుత్వ అన్ని విధాల ఆదుకోవాలని రక్షణ కల్పించాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో రాజకీయ ప్రమేయం లేకుండా పోలీసులు విచారణ చేయాలని బాధితుడిని కూడా అనేక ప్రలోభాలకి గురిచేస్తున్న ట్టు కనబడుతున్నాయన్నారు. కాబట్టి అటువంటి ప్రలోభాలకు గురికాకుండా గురి చేయకుండా కూడా పోలీసులు మహేష్‌కు రక్షణ కల్పించేటువంటి పని చేయాలన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, ఎం, బలరాం తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న డిసి

వాడపల్లిలో యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంకి ప్రతి శనివారం వచ్చే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావు పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఆలయ పరిసరాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిం చారు. అలాగే యాత్రికులు స్వామివారిని దర్శనం చేసుకుని బయటికి వెళ్లే మార్గంలో ఎస్కలేటర్ యంత్రం ఏర్పాటును ఆయన పరిశీలించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న దష్ట్యా యాత్రికులు ఎవరు నదిలో స్నానాలకి వెళ్లరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఎవరో కూడా నదిలో స్నానాలు చేయకుండా కంచె ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.స్వామివారికి తల నీలాలు సమర్పించే యాత్రికులకు జల్లు స్నానం వద్ద స్నానం ఆచరించాలని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని భీమ క్రోసు పాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులు విద్యాభ్యాసం వారికి అందజేస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. కూటమి ఏడాది పాలనపై ఆయన మంగళవారం ఉండ్రూరు, భీమ క్రోసు పాలెం, గ్రామాల్లో పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు లో. ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. అనంతరం .అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పింఛన్లు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అందించా మని, అలాగే తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి రూ.13 వేల జమ చేశారని, త్వరలో మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, కొత్తపల్లి శ్రీను, చింతపల్లి వీరభద్రరావు, పార్లమెంట్ కన్వీనర్ ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లో వివరాలు తెలుసుకుంటున్న మంత్రి సుభాష్

పెదపల్ల సొసైటీ ఛైర్మన్‌గా జాస్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన ఛైర్మన్‌గా జాస్తి భాస్కరరావుతో పాటు సభ్యులు గా మోటుపల్లి శ్రీనివాసరావు, కత్తుల రాజశేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వారిచేత సిఇఒ సలాది సుబ్బారావు బాధ్యతలు తీసుకుంటున్నట్టు సంతకాలు తీసుకు న్నారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, సొసైటీ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్, సర్పంచ్ సంగీత సుభాష్, నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు చౌదరి, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్ల బాబు, వైట్ల శేషుబాబు, తదితర కూటమి నాయకులు హాజరై అభినందనలు తెలిపారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందించాలంటూ త్రిసభ్య కమిటీని వారు కోరారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ జాస్తి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌తో పాటు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఛైర్మన్ జాస్తికి పలువురు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న జాస్తి భాస్కరరావు

కార్టూ'నిజం'



చొప్పెల్ల సొసైటీ ఛైర్మన్‌గా నాగిరెడ్డి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన ఛైర్మన్‌గా నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్)తో పాటు సభ్యులుగా నాగిరెడ్డి స్వామి, పంపన సురేష్‌లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వారిచేత సిఇఒ నాగిరెడ్డి రాజు బాధ్యతలు తీసుకుంటున్నట్టు సంతకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, డిసి ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి, మాజీ డిసి ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, ఎంపిటిసి సభ్యుడు తమ్మన భాస్కరరావు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు చౌదరి, జనసేన మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, సలాది సత్యానందం, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, సలాది జెపి, దంగేటి బాపనయ్య, కొత్తపల్లి రాంబాబు, పాలూరి అర్జున్, తదితర కూటమి నాయకులు హాజరై అభినందనలు తెలిపారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందించాలంటూ త్రిసభ్య కమిటీని వారు కోరారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకి, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో పాటు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఛైర్మన్ నాగిరెడ్డికి పలువురు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న నాగిరెడ్డి వెంకటేశ్వరరావు

ఎరువుల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎరువుల వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని కందులపాలెం, ఉండూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు బి.నాగ కుమార్ మాట్లాడుతూ ద్రవరూప జీవన ఎరువు అయిన ఫాస్ఫో బ్యాక్టీరియా భూమిలోని లభ్యం కానీ భాస్వరం కరిగించి మొక్కకు అందించి, మొక్క ఎదుగుదలకు కావలసిన హార్మోన్ల ఉత్పత్తికి అవసరం అవుతుందన్నారు. ఈ కల్చరును బాగా మాగిన పశు వులు ఎరువు లేదా వర్మీ కంపోస్ట్ సేంద్రియ ఎరువు తో కలిపి విత్తనాలు నాటినపుడు, నాటిన వారం లోపు పొలంలో చల్లు కోవాలన్నారు. ఎఒ టివిఆర్.మణిదీప్ మాట్లాడుతూ ద్రవ రూప ఎరువుల కు సంబంధించి పలు అంశాలన వివరించారు. రైతులందరూ ఈ ఖరీఫ్ -2025 సీజన్ సంబంధించి నాన్ లోని ఫార్మర్స్, సొసైటీలో గాని, బ్యాంకులో గాని, ఏటువంటి పంట రుణాలు తీసుకొని రైతులు తప్పనిసరిగా క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయిం చు కోవాలని, తద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ అవుతుందని, తుపానులు కరువు అకాల వర్షాలు వంటి పకతి వైపరీతల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందాలంటే తప్పనిసరిగా మనం వేసిన ప్రతి పంట కూడా క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించాలని, వరి పంటకు మన జిల్లాకు సంబంధించి ఎకరాకు రూ.76 ప్రీమియం చెల్లించడం ద్వారా రూ.38000 బీమా వస్తుందని, ఆగస్టు 15 లోగా నమోదు చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో వైట్ల శ్రీనివాసరావు(రాజబాబు), అచ్యుత్ వేణి శ్రీరామ్, రైతులు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కె. గంగవరం మండలంలోనూ సిరి లంక, కె. గంగవరంలో పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. **మామిడికుదురు** కొబ్బరి తోటల్లో అంతర సేద్యముతో రైతులు అదనపు ఆదాయం పొంది వ్యవసాయం లాభ చాటిగా మార్చుకోవచ్చని మండల వ్యవసాయాధికారి ఎన్‌వివి.సత్యనారాయణ సూచించారు. పాశర్లపూడి లంక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులంతా అంతర పంటల సాగుపై దృష్టి చారించి వ్యవసాయం లాభ చాటిగా మార్చుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు చెరుకూరి సత్తిబాబు, తెలగారెడ్డి బుల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారులు

లొల్ల లాకులు, కాటన్ బ్యారేజీ పరిశీలన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గోదావరి మధ్య డెల్టా పరిధిలోగల లొల్ల లాకులను, కాటన్ బ్యారేజీని అమరావతి గోదావరి రివర్ మేనేజ్మెంట్ మెంబర్ ఆఫ్ సెక్రటరీ ఆర్‌కె.కనోడియా మంగళవారం పరిశీలించారు. అనంతరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజినీర్ ఎ.శేషుబాబును శిథిలావస్థకు చేరిన ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్, అమలాపురం, గన్నవరం లాకుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు కాలువల ద్వారా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఎన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రస్తుతం లాకులు పరిస్థితి ఎలా ఉంది. ప్రతిరోజు మూడు కాలువలకు ఎన్ని క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఒక్కొక్క కాలువలో ఎన్ని కిలోమీటర్లు సాగునీరు వెళుతుంది. శివారు పంట పొలాలకు సాగునీరు అందుతుందా అనే రీతిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ ఇంజినీర్ శేషుబాబు, ఇరిగేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.గోపీనాథ్‌కు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం చీఫ్ ఇంజినీర్ శేషు బాబు శిథిలావస్థకు చేరిన లాకుల గురించి ఆయనకు వివరించారు. బ్రిటిష్‌కాలంలో 1881 సంవత్సరంలో నిర్మించాలని ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని రూ.77 కోట్లతో లాకులను పునర్నిర్మిదించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయనకు వివరించారు. ఈ లాకుల ద్వారా కోనసీమ జిల్లాలోని రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ఆయనకు వివరించారు. అనంతరం కనోడియా శిథిలవస్థకు చేరిన లాంచీలు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు.

లాంచీలు వెళ్లే మార్గాన్ని పరిశీలిస్తున్న కనోడియా

23 నుంచి 25 వరకూ బంగారు కుటుంబం గ్రామసభలు

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు మండల పరిధిలో ఈ నెల 23 నుంచి 25 వరకూ పి-4, బంగారు కుటుంబాలు పై గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ భవాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 23న గోగన్నమఠం, కరవాక, కొమరాడ, మాకనపాలెం, లూటుకుర్రు, ఆదుర్రు. 24న పాశర్లపూడి లంక, పాశర్లపూడి, బి.దొడ్డవరం, అప్పనపల్లి,పెదపట్నంలంక, పెదపట్నం. 25న నగరం, మొగలి కుదురు, గెద్దాడ, మామిడికుదురు, మగటపల్లి, ఈదరాడ గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీల వద్ద ఉదయం పదిగంటల నుంచి పి-4 సర్వేలో గుర్తించిన మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు ఆమోదం కోసం గ్రామ సభల నిర్వహిస్తారన్నారు. ప్రజాపతినిధులు, గ్రామసాయి ఉద్యోగులు, మార్గదర్శకులు, బంగారు కుటుంబాలుగా ఎంపిక కాబడిన యజమానులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోన్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - రాజోలు



శివకుమార్

ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అప హాస్యం చేస్తోందని వైసిపి సీనియర్ నాయకులు పాటి శివకుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం మలికిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయా లని వైసిపి పోరాటాలు చేస్తోందన్న అక్కసుతో ప్రజా సమస్యలను పక్క దారి పట్టించేందుకు ఇటువంటి అరెస్టులకు ప్రభుత్వం పాల్పడు తోందన్నారు. లిక్కర్ స్కాం అనేదే జరగలేదని కావాలనే ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తోందన్నారు. మిథున్ రెడ్డి కడ గిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ప్రజ ల తరపున జగన్, వైసిపి నాయకులు ఎప్పు డూ పోరాటం చేస్తూనే ఉంటారని అన్నారు.



మాట్లాడుతన్న గన్నవరపు శ్రీనివాస్

అరకొర పథకాలతో కూటమి ప్రభుత్వం మోసం

ప్రజాశక్తి -మామిడికుదురు

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అరకొరగా అమలు చేస్తూ లబ్ధిదారులను మోసం చేస్తున్నారని పి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి విమర్శించారు. మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము, పరిశీలకులు తోరం సూర్య భాస్కరరావు ల పర్యవేక్షణలో పాశర్లపూడి లంక, లూటుకుర్రు, మాకనపాలెం, ఆదుర్రులలో మంగళవారం 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రభుత్వము ఏ విధంగా మోసం చేస్తుందో వివరించారు కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు కసిరెడ్డి అంజిబాబు, మొల్లేటి త్రిమూర్తులు, తులా గోపాలకృష్ణ, మట్టపర్తి శివ, నెల్లి దుర్గాప్రసాద్, బాలం రమేష్ తదితరులు పాల్గొన్నారు

వైసిపిని బలోపేతం చేయాలి

వైసిపి బలోపేతానికి గ్రామ కమిటీ కృషిచేయాలని పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ అన్నారు. ఆదుర్రు లో మంగళవారం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబత్తుల శ్రీకృష్ణకు, కుసుమ శ్రీనివాస్‌ను సత్కరిం చారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము, తులా గోపాల కృష్ణ, జక్కంపూడి వాసు పాల్గొన్నారు.

కోకో సాగు విస్తీర్ణానికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఏడు మండలాల్లో ప్రస్తుత సీజన్లో సుమారు 1000 ఎకరాలలో కోకో సాగు విస్తీర్ణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనుసంధానంతో చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఉద్యాన శాఖ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించి కోకో పర్మంటే షన్ కేంద్రం ఏర్పాటు, వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కోకో సాగు చర్యలపై సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహజ హైబ్రిడ్ అంటూ మొక్కలను యూనివర్సిటీ ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు కొబ్బరిలో అంతర పంటగా సుమారు 200 మొక్కలను నాటాలన్నారు. విశ్వవిద్యాలయం నిర్ణయించిన మొక్క ఖరీదు రూ.7 లని, రవాణా చార్జీలు రూ7.63గా నిర్ధారించడం జరిగిందన్నారు. రవాణా చార్జీలు మొక్క ఖరీదునకు సంబంధించి నరేగా ద్వారా ఎఫ్‌డిఒ జనరే ట్ చేసి నిధులు చెల్లించా లని ఆదేశించారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఉద్యాన అధికారులు రమణ, దిలీప్, డ్వామా పీడీ మధుసూదన్, ప్లాంటేషన్ సూపర్ వైజర్, త్రినాథ్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడి శివరాం ప్రసాద్, ఉద్యాన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఉద్యాన శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

పిఎం సూర్యఘర్ ద్వారా ..

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా కోనసీమ జిల్లాలో ఆగస్టు నెలాఖరు నాటికి సుమారుగా 10 వేలు ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాల వారికి ఉచితంగా యూనిట్లు నెలకొల్పాలని కలెక్టర్ మహేష్ కుమార్ లక్ష్యంగా నిర్దేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ కమిషనర్లు, ఎపి ఇపిడిసిఎల్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇపిడిసిఎల్ ఎస్ఇ బి.రాజేశ్వరి, మునిసిపల్ కమిషనర్లు నిర్మల్ కుమార్, రాజు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

బోధనా స్థాయిలను మెరుగుపరిచేలా చర్యలు

విద్యార్థులకు 'విపశ్యన ధ్యాన బోధన' ఫౌండేషన్ ద్వారా వ బోధనా స్థాయిలను మెరుగుపరిచి మెరుగైన విద్యనభ్యసించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు బిసిఎ, ఎస్‌సి వసతి గృహ సంక్షేమ గురుకుల అధికారులు, డిఇఒతో సమావేశం నిర్వ హించి విపశ్యన ధ్యాన బోధన ఆచరణ పై సంక్షేమ గృహాల వారీగా సమీక్షిం చారు. ఆయన మాట్లా డుతూ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు విపశ్యన ధ్యాన బోధన ఏ యే సమయాలలో నిర్వహిస్తున్నది అన్ని పాఠశాలలకు సంబంధించి సమయపాలన నివేదికను సమర్పించాలని డిఇఒను ఆదేశించారు.

ఎపిఎంగా సత్తిబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల మహిళా సమాఖ్య ఎపిఎంగా వి.సత్తిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ ఎపిఎంగా విధులు నిర్వహిస్తున్న ఎం.ధనరాజు కొత్తపేట మండలానికి బదిలీపై వెళ్లారు. మండపేట మండలంలోని ఏడిద క్లస్టర్లో సిసిగా విధులు నిర్వహిస్తూ సత్తిబాబు ఇక్కడకు ఎపిఎంగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల మహిళ సమాఖ్య ద్వారా మహిళల ఆర్థిక పురోభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆయన వెంట అకౌంటెంట్ కుమార్ ఉన్నారు.

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరు వ్యక్తులకు కోర్టు ఒక నెల జైలు శిక్ష విధించిందని ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ తమ సిబ్బందితో అన్నయ్యపేట సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మద్యం తాగి వాహనం నడుపుతున్న మండపేటకు చెందిన ఆసపు శివ సత్యనారాయణ, ధవళేశ్వరానికి చెందిన పట్నాల రోహిత్ ఈ నెల 17వ ,19వ తేదీల్లో పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రామచంద్రపురం ఎజెఎఫ్‌సిఎం కోర్టు మేజిస్ట్రేట్ నాగేశ్వరరావు నాయక్ నిందితులకు నెల రోజులు జైలు శిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు.

ఆరుగురు సారా విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి- గోకవరం

రాజమహేంద్రవరం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు కోరుకొండ ఎక్సైజ్ అధికారులు, సిబ్బందితో మంగళవారం వివిధ గ్రామాల్లో దాడులు నిర్వహించి సారాను విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేశారని కోరుకొండ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ బాలాజీ తెలిపారు. గోకవరం మండలం ఇటికాయ లపల్లి, రంప ఎర్రంపాలెం, గంగంపాలెం, కోరుకొండ మండలం గాదరాడ గ్రామాల్లో ఈ దాడులు జరిగాయ న్నారు. నిందితుల నుంచి 60 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని,నిందితు లను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించా మన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి
మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ రహదారిపై మడికి అంతర రాష్ట్ర కూరగాయల మార్కెట్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. అమలాపురం రూరల్ ముక్కామల శివారు ఇరుసుమండకి చెందిన వెంపల చంద్రశేఖర్(50) ఐషర్ వ్యాన్ పై డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో వ్యాన్‌ను నడుపుకుంటూ కొత్తపేట నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నాడు. ఇంతలో రావులపాలెం వద్ద బిక్కవోలు మండలంలోని ఊలపల్లికి చెందిన వాస వెంకట మురళి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ వరకు వ్యాన్‌ను ఆపి లిఫ్ట్ అడిగి చంద్రశేఖర్‌తో ప్రయాణిస్తు న్నాడు. ఈ క్రమంలో వ్యాన్ మడికి కూరగాయల మార్కెట్ సమీపానికి వచ్చేసరికి సాంకేతిక లోపంతో ఆగి ఉన్న లారీని వెనుక భాగంలోఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్ చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే వాహనంలో ప్రయాణిస్తూ వాహనంలో ఇరుక్కుపోయిన వెంకట మురళిను పోలీస్ సిబ్బంది, హైవే సిబ్బంది కలిసి ప్రొక్లెయిన్ సహకారంతో వెలికి తీశారు. దీంతో తీవ్ర గాయాలైన మురళీని అంబులెన్స్ లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం చంద్రశేఖర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.నరేష్ తెలిపారు.

వ్యక్తిపై యువకుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలంలో గోకాడ సూరిబాబు అనే వ్యక్తిపై ఇద్దరు యువకులు దాడి చేసి గాయపరిచారు. తన ఇంటి సమీపంలో యువకులు ఫ్రీ ఫైర్ ఆడుతూ న్యూసెన్స్ చేస్తున్నారని అడిగినందుకు ఈ దాడి జరిగినట్లు సూరిబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీతానగరానికి చెందిన కోట శివ, కోట నాని అనే ఇద్దరు యువకులు ప్రతిరోజూ సూరిబాబు ఇంటి పక్కన ఫ్రీ ఫైర్ ఆడుతూ శబ్దం చేస్తున్నారు. ఇది న్యూసెన్స్‌గా మారడంతో సూరిబాబు ఆదివారం రాత్రి వారిని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన యువకులు సూరిబాబుపై దాడికి తెగబడ్డారు. ఇటుకతో సూరిబాబు తలపై కొట్టడంతో పాటు చేతులతో పిడిగుద్దులు గుద్దినట్లు బాధితుడు పేర్కొన్నారు. ప్రస్తుతం సూరిబాబు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. బాధితుడు ఇచ్చిన వాంగ్మూలం మేరకు సీతా నగరం ఎస్ఐ రామ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ఢీకొని యువకుని మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగి గ్రామంలోని దళమ్మ చెరువు గట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. వేళంగి గ్రామంలో కొప్పిశెట్టి వారి పేటకు చెందిన కోసూరి వెంకటేశ్(22) కాకినాడ ఆదిత్య కాలేజీలో బిబిఎ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం ఉదయం బైక్‌పై ఇంటి దగ్గర నుంచి బయలుదేరి కాకినాడ కాలేజీకి వెళ్తుండగా ధళమ్మ చెరువు గట్టు వద్ద ఒక గుర్తు తెలియని బైక్ వేగంగా నడుపుకుంటు వచ్చి వెంకటేష్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమైంది. ప్రమాద సంఘటన తెలిసుకున్న క్షతగాత్రుని తండ్రి వెంకటేష్‌ను కాకినాడలో ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు.

ఫేక్ చలానాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం దేవస్థానంలో కనకదుర్గ ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఇపిఎఫ్ నిధులు జమ చేయకుండానే చేసినట్లుగా ఫేక్ చలానాలు ఇచ్చి మోసం చేసిన ఏజెన్సీపై దేవస్థానం అధికారులు అన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటీవల ఇఒ వీర్ల సుబ్బారావు ఈ ఘటనకు సంబంధించి పూర్తి ఆధారాలతో సహా ఇపిఎఫ్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో ఇఒ ఆదేశాలతో సంబంధిత అధికారులు రాజమహేంద్రవరం ఇపిఎఫ్ కార్యాలయంలో ఘటన వివరాలను సమర్పించి వారి సూచనల మేరకు సంబంధిత ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడిలో ఇటీవల పెంటి మరియమ్మ ఇంటిలో జరిగిన చోరీకి సంబంధించి కేసులో చోరీకి గురియైన బంగారంతోపాటు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చోరీపై కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో చోరీకి పాల్పడిన ఇద్దరు బాలురులను స్థానిక మరిడమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 30 గ్రాముల బంగారం, రూ.30 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్, ఇఒపిఆర్‌డి, కార్యదర్శులు

గ్రామాల్లో బంగారు కుటుంబాలపై గ్రామసభలు

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు, చిరతపూడి, జి.అగ్రహారం, ఇసుకపూడి, ఇరుసుమండ, కె.పెదపూడి గ్రామాలలో మంగళవారం ఆయా గ్రామాల సర్పంచులు, అధ్యక్షతన పి పోర్, బంగారు కుటుంబాలు గుర్తించుటకు ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గంగలకుర్రు గ్రామసభలో సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఇఒపిఆర్‌డి కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

భీమనపల్లి సొసైటీ అధ్యక్షులు పెద్దను సత్కరిస్తున్న జై కాపు సేన నాయకులు

భీమనపల్లి సహకార సొసైటీ అధ్యక్షుడు పెద్దకు సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లి సహకార సొసైటీ అధ్యక్షుడు ఆకేటి శ్రీనివాస్ (పెద్ద)ను మంగళవారం పలువురు నాయకులు కలిసి అభినందించారు. సొసైటీ అధ్యక్షుడు పెద్దను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పదవి ద్వారా రైతులకు సేవలందించి సొసైటీని బలోపేతం చేయాలని సూచించారు. సొసైటీ అధ్యక్షుడు పెద్దను సత్కరించిన వారిలో జై కాపు సేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవా చినబాబు, గౌరవాధ్యక్షులు తిక్కా శేషుబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పోలిశెట్టి బాబులు, పాలూరి నారాయణస్వామి, నూకల సూర్య ప్రకాష్, రాష్ట్ర యువజన అధ్యక్షులు కంకిపాటి గోపాలకృష్ణ, మండల అధ్యక్షులు గొలకోటి తాతాజీ, అడపా అవినాష్, తోరాటి కాసు బాబు,ఆకేటి సత్తిబాబు, పోలిశెట్టి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కాట్రేనికోన సొసైటీ అధ్యక్షునిగా వర్మ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము అధ్యక్షులుగా పెసింగి రంగారావువర్మ ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటుగా త్రిసభ్య కమిటీ పర్సన్లుగా మోకా అప్పాజీ, చేకూరి వెంకట కష్ణంరాజులు ప్రమాణస్వీకారం చేశారు. ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాగిడి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమినేతలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వర్మ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి, రైతుల శ్రేయస్సు కోసం తన కృషిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఓగూరిభాగ్యశ్రీ, మండలం నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, కాట్రేనికోన మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, కాట్రేనికోన మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మోకా బాల ప్రసాద్, టిడిపి నాయకులు దాట్ల పవన్, విత్తనాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతానందన్ చిత్రపటం వద్ద సిపిఎం నాయకుల నివాళి

అచ్యుతానందన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సిపిఎం సీనియర్ నాయకుడు, కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి పార్టీకి, దేశానికి తీరని లోటు అని మండల సిపిఎం పేర్కొంది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బల్లగేటు సెంటర్ లోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభ జరిగింది. అచ్యుతానందన్ చిత్ర పటానికి సీనియర్ నాయకులు సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అచ్యుతానందన్ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి వీర రాఘవులు, కె. లక్ష్మణరావు,యలమంచిలి బాలరాజు, మహమ్మద్ హుస్సేన్ , అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం అంగర శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మండల వైసిపి అధ్యక్షులు గూటం సత్య నారాయణ అధ్యక్షతన బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదని తోట విమర్శించారు. కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ సిరివరపు శ్రీనివాస్‌రావు, కర్రి పాపారాయుడు, కురుపూడి రాంబాబు, అంగర, పడమరఖండ్రిక సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి వెంకటేశ్వర రావు 19 గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు

దోషులను తక్షణమే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

యువకుడు దోనిపాటి మహేష్‌పై విచక్షణారహితంగా దాడి చేసి గాయపర్చిన దోషులను తక్షణమే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని ముమ్మిడివరం మాలమహానాడు జెఎసి నాయకుడు దేవరపల్లి ఏడుకొండలు, ఆర్‌పిఐ నాయకుడు చికురుమిల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ.లక్షల్లో డబ్బులు వసూళ్లు చేయడమే కాకుండా, అడిగినందుకు మహేష్ పై విచక్షణా రహితంగా దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలన్నారు.

పలు చోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఈతకోటలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు

టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

రావులపాలెం: ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఈతకోట సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. కార్యక్రమంలో కొప్పిశెట్టి ప్రసాద్, గుత్తుల పట్టాభిరామారావు,పెచ్చేటి చిన్నారావు, ఎంపిటిసి సభ్యుడు బొరుసు సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి బుజ్జి, మిరియాల రాము, మాసాబత్తుల ఆనందరావు, బోడపాటి రాంబాబు, మానే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** సంక్షేమ పథకాలకు అంకురార్పణ చేసిన పార్టీ టిడిపి అని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. మారేడుబాకలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి - మండపేట

మునిసిపల్ కార్యాలయాలలో పనిచేస్తున్న మునిసిపల్ ఇంజినీరింగ్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఎల్ఎ వేగుళ్లను సత్కరిస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

దేవాలయాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

ఎంఎల్‌శ్రీ బండారు సత్యానందరావు కృషితో పలు దేవాలయాలకు దేవాదాయ శాఖ ధూపదీప నైవేద్య పథకం కింద ఆర్థిక సాయం మంజూరైంది. తక్కువ ఆదాయంతో నడుస్తున్న ఆలయాల్లో ప్రతిరోజూ ధూపదీప నైవేద్య కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తూ, అక్కడ సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఈ పథకం కింది నెలకు రూ.10వేల చొప్పున మంజూరు చేస్తారు. కొత్తపేట మండలంలో ఆరు ఆలయాలకు నిధులు మంజూరయ్యాయి. మిగిలిన ఆలయాలకు మరో విడతలో ఆర్థిక సాయం మంజూరు చేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకి రాసిన లేఖలో తెలిపారు.

10వ రోజుకు కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె పదవ రోజైన మంగళవారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె కు ముమ్మిడివరం ప్రాజెక్టు అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జి.అనంత లక్ష్మీ, ఎస్.కనక దుర్గ మద్దతు తెలిపారు. ఈ శిబిరంలో ఎస్ అజయ్ కుమార్, ఎన్ అరుణ్ కుమార్, జి.రమేష్, శ్రీనివాసరావు, వైవి.రమణ, ఎ.సత్తిబాబు, వై.ప్రసాద్, ఎస్.రామ రాజు, జి.వెంకటేశ్వరరావు, కె.శివ, కె.గోవిందు, కె.శరత్ పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమ్మె విరమణ

మునిసిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ముమ్మిడివరం నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు పది రోజులుగా చేస్తున్న సమ్మె ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మంగళవారం పేర్కొన్నారు. కార్మిక నాయకులతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో వేతనాలు పెంపునకు అంగీకరించిన నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీతో పాటు సమ్మె కాలానికి జీతం మంజూరు చేయడంతో పాటు, సంక్షేమ పథకాల వర్తింపు, ఉద్యోగ విరమణ వయసు పెంపు విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చారని, ఇది కార్మికుల విజయం అని పేర్కొన్నారు. తమ సమ్మెకు పూర్తి మద్దతుగా నిలిచిన సిఐటియు నాయకత్వానికి, ప్రజా ప్రతినిధులకు, పట్టణ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. సమ్మె విరమింప చేసిన వారిలో నగర పంచాయతి వైస్ ఛైర్మన్ వేటుకూరి బోసురాజు, రాయపు రెడ్డి జానికి రామయ్య, వీళ్ల విరా స్వామి నాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గ ప్రసాద్, సిపిఎం నాయకులు సఖిలే సూర్య నారాయణ,పాము బాలయ్య పలువురు నగర పంచాయతి కార్మికులు పాల్గొన్నారు.

ఆటిజం ఉన్న బాలునికి పాఠశాలలో అడ్మిషన్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాటలు రాని (ఆటిజం) అద్దంకి వారి లంక పంచాయతీ పల్లపులంక గ్రామానికి చెందిన వందే లక్ష్మణరావు కుమారుడు సమీర్ బాబును పాఠశాలలో చేర్చుకున్నారని శ్రమ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నాగేశ్వరి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పల్లపులంక పాఠశాలలో మాటలు రాని (ఆటిజం) బాలుడిని గత 20 రోజులుగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ నిరాకరించినట్లు తెలిపారు. దీనిపై తండ్రి ఆవేదనను తెలుసుకున్న తమ స్వచ్ఛంద సంస్థ గ్రామస్తులను, సిబిఒఎస్‌ని కలుపుకుని స్కూల్ టీచర్ తోమాట్లాడడం జరిగిందన్నారు. సమీర్ బాబు లాంటి పిల్లలను 18 సంవత్సరాల లోపు స్థానిక పాఠశాలలో జాయిన్ అయ్యే హక్కు ఉందన్నారు. ఆర్ టి ఈ యాక్ట్ ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలలోపు ఎలాంటి పిల్లలనైనా జాయిన్ చేసుకునే హక్కు ఉందన్నారు. దీంతో స్కూల్ టీచర్ తో మాట్లాడి జాయిన్ చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బాబు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, సిబిఒఎస్, సిఆర్‌పి, పల్లపులంక గ్రామ ఆర్డినేజర్ ఎం.నాగరాజు శ్రమ టీం సభ్యులు పాల్గొన్నారు.

SUMMONS

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE:KAKINADA

O.S.No.1017 of 2023

Between :
Vasireddy Chakradhara Rao@Babji ..Plaintiff

and

1) Medapati Mani Kumari
2) Medapati Sai Kiran Reddy ...Defendants

To,
1. Medapati Mani Kumari, W/o. (Late) Ramesh Reddy, Age: 44 years, Occ: House Wife, R/o.Door No.3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction. **(Defendant No.1)**
2. Medapati Sai Kiran Reddy, S/o. (Late) Ramesh Reddy, Age: 24 years, Occ: Private Employee, R/o Door No. 3-16B-102/1, Santhi Nagar, Kakinada, Kakinada Junior Civil Judges Courts Jurisdiction **(Defendant No.2)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that both of you shall appear before the Hon'ble Court on **21-08-2025** either in person or through your advocate at **10.30 A.M,** if both of you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:18-07-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA

A.S.No.16 / 2025

Between:
Vasamsetti Venkata Rama Kishore ...Appellant/Defendant

and

APEX Frozen Foods Ltd., a company represented by its Managing Director-cum-Chairman K.Satyanarayana Murthy, Regd. Office at Panasapadu Village, Samalkot Madal, by its authorized signatory Bikkina Ravindra. ...Respondent/Plaintiff

To:
APEX Frozen Foods Ltd., a company represented by its Managing Director-cum-Chairman K.Satyanarayana Murthy, Hindu, registered office at Panasapadu Village, Samalkot Mandal, by its authorised signatory Bikkina Ravindra, S/o. Ramakrishna Chowdary, Employee, D.No.7-5-17/18-CC2, Savithri Apartments, Veterinary Hospital Road, Ramaraopet, Kakinada.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్/వాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**01-08-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును. **(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

G.S.ప్రభాకరరావు, G.V.లక్ష్మి
అడ్వకేట్స్, డో.నెం.67-1-43/3, అశోక్‌నగర్
కాకినాడ, సెల్: 9441712729

మహారాజశ్రీ కొవ్వూరు IX వ అధనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. నెం:612/2023

ఒ.స్. నెం: 55/17

Between:

పిటిషనర్/వాది: శ్రీ అచంట సత్యనారాయణ, తండ్రి: లేటు సుబ్బారావు, హిందు, పురుషుడు, వయస్సు 70, సం॥లు, కూలి పని, డో.నెం. 2-15, వెంకావారిగూడెం గ్రామం, జీలుగుమల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.

మరియు

రెస్పాండెంట్స్:

1. ఏలురు రోమన్ క్యాథలిక్ చర్చి అఫ్ ఇండియా మరియు మరికొందరు

7. శ్రీమతి. కొయ్యలముడి భ్రమరాంబ, భర్త: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 56 సం॥లు, డో.నం 3-144, గంగవరం గ్రామం, అస్వరావుపేటా, మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జెసి.

9. శ్రీ అచంట నాగేస్వరరావు, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 71 సం॥లు, డో.నం 3-22, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.

10. శ్రీ అచంట శ్రీరామచంద్రముర్తి, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 68 సం॥లు, డో.నం 3-22, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.

13. శ్రీమతి. ఆంద్రు సత్యవతి, భర్త : సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 65 సం॥లు, తాళ్ళురు గ్రామం, జగ్గంపేటా మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.

14. ఆంద్రు కిషోర్, తండ్రి: సత్యనారాయణ, హిందు, పురుషుడు, వయస్సు 50సం.ఎలు, తాళ్ళురు గ్రామం, జగ్గంపేటా మండలం, ప॥గో॥జిల్లా, కె.ఎస్.సి.జె.సి.

పై నంబరు యాడ్ పార్టీ పిటిషన్లో 7, 9, 10, 13, 14 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు నుండి కోర్టు ద్వారా, పోస్టు ద్వారా నోటీసులు పంపించియున్ననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పై నెంబరు పిటిషన్ **ది. 28-07-2025 తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని హజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు నిర్ణయించబడునని ఇందుములముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది: 28-07-2025

స్థలం:కొవ్వూరు **శ్రీ దుగ్గిరాల తాతారావు**
ది.వి 18-07-2025 అడ్వకేట్/పిటిషనర్/వాది

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.10 of 2019

O.S.No.105 of 2015

Between
పరకాల శ్రీరామ్ ...D.Hr

And

నేలప్రోలు ప్రభాకరరావు ...J.Dr

J.Dr. నేలప్రోలు ప్రభాకరరావు S/o.పాపయ్య, వయస్సు 60 సం॥లు, BSNL.రిటైర్డ్ సీనియర్ సెక్షన్ సూపర్‌వైజర్,D.No.29/538,N.T.R..నగర్, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం J.C.J., ప్రస్తుతం ఏలూరు జిల్లా.

పై నెంబరు పటిషన్ **ది. 25-07-2025వ** తేదీన వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కాని మీ న్యాయవాదితో కాని ఉదయం **10.30** గంటలకు పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

పెద్దాపురం **M.K.MOHIUDDIN**
22-07-2025 ADVOCATE PEDDAPURAM

In the Court of the Principal Junior Civil Judge at Kakinada

O.S. No. 543/2020

Between:
Central Bank of India, Sarpavaram Junction Branch, Opposite to Boat Club, Pithapuram Road, Kakinada ***...Plaintiff***

AND

Chinni Satya Venkata Ramakrishna and another ***...Defendants***

To:
D-2: Kanchustambham Venkata Satya Prasad, S/o. K.V.Reddy, Business, Prop: Saibhya Agro Storage, Dharmavaram, D.No. 69-317/5A, Nagavanam, Prathipadu Mandal.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 25-7-2025 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.రమాకాంత్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849215992

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ప్రత్తిపాడు

O.S. No. 232/2021

Between:
బ్రాంచి మేనేజర్, ఇండియన్ బ్యాంక్, అన్నవరం ***...వాది***

మరియు

ఆకాష్ డైరీ జాయింట్ లయబిలిటి గ్రూప్, వెంకటాపురం ప్రెసిడెంట్: ఏనుగు మల్లారావు వగైరా ***...ప్రతివాదులు***

To:
5వ ప్రతివాది: గాది సత్తిబాబు, తండ్రి: రాములు, 55 సం॥లు పాలవ్యాపారం, ఇంటి నెం. 1-96, వినాయకుడి గుడి వీధి, వెంకట నగరం, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు కోర్టు పరిధి.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసినా, మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 28-07-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10-30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేని యెడల, మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

మంగిపూడి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్ & నోటరి పబ్లిక్
పెద్దాపురం పెద్దాపురం - 533437
20-07-2025 సెల్: 9246690079

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

ENGINEERING SECTION

Request for Proposal **Dated: 22-07-2025**

Request for Proposal are invited for the following work from the eligible contractors only.

Sl.No.	RFP / NIT No.	Name of the work
1	160/MCR/RFP/ 2025-26	Appointment of 3rd Party Quality Control Agency for all Engineering Works in Rajamahendravaram Municipal Corporation

RFP can be downloaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from **Dt. 22-07-2025 at 02.00 P.M** on wards. Last date of time of receipt of RFP on or before **Dt. 06-08-2025 upto 2.30 PM.**

Sd/- **P.PRASANTHI,** *IAS,*
Commissioner (FAC)
Municipal Corporation, Rajamahendravaram